తండ్రిప్రేమ

జయధీర్ తిరుమలరావ్



తండ్రి తన వద్దకు వచ్చినందుకు సూర్యానికి చాల ఆనందమైంది. రమణయ్య అంతకన్న ఎక్కువే సంతోషించాడు. తన గారాబాల చిన్నకొడుకు — అంతవాడ్ని ఇంతవాడిగా చేసి, చదువు చెప్పించి, ఉద్యోగం యిప్పించి, పెళ్లి చేసి తన బాధ్యత తీర్చుకున్నాడు. వాడు ఇప్పుడొక ప్రయోజకుడై తన పేరు నిలబెడుతున్నందుకు నిజంగా ఆనందమనిపించింది.

రమణయ్యకు ఇద్దరు కొడుకులు, ఒక ఆడపిల్ల. ఇప్పుడందరికి పెళ్లిళ్ళై స్థిరపడ్డారు. వాళ్ళు స్థిరపడ్డనాటికి యింతకాలం నీడనిచ్చిన అతని యిల్లు అశాంతికి నిలయమైంది.

భార్య శాంతమ్మ చనిపోవడంతో అతనికి సొంత ఇంటిలోనే కాలు నిలువడంలేదు. వ్యవసాయం సాగడంకోసమైనా అక్కడ వుండటం తప్పలేదు. నాట్ల సమయం వరకు పొలాలు చూసుకుని, కోతల సమయానికి తిరిగిరావాలని నిశ్చయించుకున్నాడు.

సూర్యమంటే రమణయ్యకు అమితప్రేమ. చిన్నతనంలో సూర్యాన్ని ఒడిలో ఎత్తుకుని బడిలో దించేవాడు. అలాంటి చిన్నకొడుకు ఇప్పుడో చిన్నపాటి ఆఫీసరయ్యాడు.

తండ్రికి ఇష్టమైన పదార్థాల్ని చేయించాడు. ఊళ్ళో చూడతగ్గ ప్రదేశాలు చూపించాడు. ఇంకా ఏం చేయాలి? ఆలోచించాడు. తన ప్రియమైన నాయనకు చేయాల్సింది యీమాత్రమేనా... అనిపించింది.

తండ్రికి ఏది యిష్టం అని ఆలోచించాడు. కోడికూర, చుట్టలు అని గుర్తు వచ్చింది. వెంటనే మేలిరకం చుట్టలు తెప్పించాడు. కోడికూర వొండించాడు. అయినా తృప్తి కలుగలేదు. ఆలోచించగా, ఆలోచించగా అప్పుడు గుర్తొచ్చింది. తండ్రికి సాయంత్రాలు కల్లు త్రాగడం ఇష్టమని. సందిగ్ధంలో పడిపోయాడు. తన యింటికి కల్లు యెలా తెప్పించాలి? ఛ! పరువుపోతుంది. మరి... వెంటనే ఒక ఆలోచన స్ఫురించింది. విస్కీ తెప్పిస్తే!

సాయంకాలం భార్యతో సీసా యిప్పించాడు. తళతళలాడే విస్కీసీసా -- చాలా రోజులైంది రమణయ్య త్రాగక.

రాత్రి భోజనాలకు కలసి కూర్చున్నప్పుడు రమణయ్య హుషారుగా మాట్లాడాడు. జోకులువేసి నవ్వించాడు. చిన్ని చిన్ని మోటుపదాలు వాడినా హుందాగానే అనిపించింది. తండ్రి సంతోషం చూసి సూర్యం తన్మయుడయ్యాడు.

తెల్లవారి "నిన్న ఏ బ్రాండ్ తెచ్చావురా చాల బావుంది." అన్నాడు రమణయ్య ఆఫీసుకు పోతున్న సూర్యంతో. సూర్యం నవ్వుకున్నాడు.

రోజూ సాయంకాలం సూర్యం మిత్రులో, అతని భార్య స్నేహితురాళ్ళో ఎవరో ఒకరు వచ్చేవాళ్ళు. రమణయ్య త్రాగివుండడం సూర్యానికి కాస్త కలుక్కుమనేది. ఐనా అది బయటకు కనిపించనివ్వక పోయేవాడు. మరీ త్రాగినవాడిలా కాకున్నా ఇంటికి వచ్చినవాళ్ళతో ఏదో మాట్లాడేవాడు. అది సూర్యం భార్యకు నచ్చేదికాదు. అట్లని బాటిల్ తీసుకు రావడం మానలేకపోయాడు. తీసుకురానప్పుడు మాత్రం రమణయ్య అడగడం మానలేదు.

అలా నెలరోజులు గడిచాయి.

రమణయ్యకు ఏమనిపించిందో ఏమోగాని ఒకనాడు, కొత్తగా పెళ్లైన దంపతుల మధ్య ఎక్కువరోజు లుండటం యిష్టంలేదన్న నెపం పెట్టి అయిష్టంగానే పెద్దవాడు చంద్రం దగ్గరికి ప్రయాణమయ్యాడు.

ఇతర రాష్ట్రం, పైగా చాలదూరం ఐనా సూర్యం వుండిపొమ్మని బలవంతం చేయలేదు.

* * *

తండ్రిని సాదరంగా ఆహ్వానించి, ఎప్పుడూ తనదగ్గరే వుండమన్నాడు. మనుమలు, మనుమరాళ్ళతో హాయిగా వుంది. ఒంటరితనం నుండి కాస్త ఉపశమనం లభించింది.

"చంద్రం! ఈ పట్టణంలో ఏ బిజినెస్ బాగా నడుస్తుందిరా?" అని అడిగాడు. "అక్కడ వ్యవసాయం కౌలుకిచ్చి యిక్కడే ఏదో చిన్నపాటి వ్యాపారం చేసుకోవచ్చుగా!" అన్నాడు.

ఏ బిజినెస్ ప్రారంభించాలో దాని బాగోగులు విచారించారు. ఇంకా ఆలోచించి ఏదైనా ప్రారంభించాలని – దానికి తన కొడుకుకూడ చేదోడువాదోడుగా వుంటాడని చెప్పాడు చంద్రం. మామగారు ఎందుకయినా తమ దగ్గరే వుండటం మంచిదని సంతోషించింది చంద్రం భార్య.

సాయంకాలం ఆరు బయట కూర్చున్నప్పుడు "ఏరా! రెండ్రోజులనుండి ప్రాణం తికమకగా వుంది. ఇంత పెద్ద పట్టణంలో ఓ మంచి బాటిలు దొరకదారా?" కొడుకును ఎలా అడగాలో తెలియక తికమకపడ్డాడు. బాటిల్ అంటే ఏం బాటిలో వెంటనే అర్థంకాలేదు చంద్రానికి.

"అదేరా విస్కీ బాటిల్!" పెద్దగా నవ్వుతూ అన్నాడు.

చంద్రం అమాంతం ఆశ్చర్యపోయాడు. తండ్రి

ప్రశ్నావళి * — కె. రామలక్ష్మి

ఎస్. వి. ఆర్. — విశాఖపట్నం

మీకు సంస్కారం లేదనుకుంటాను. సావిత్రి, అరుంధతి, అనసూయ, సీత మొదలగు పతివ్రతా శిరోమణులు పుట్టిన దేశంలో పుట్టి...

★ చిత్రం. దీన్లో నా బాధ్యత ఏముంది చెప్పండి ? !

జి. ఎస్. ఆర్. — ఆదోని

నేటి విద్యార్థులు చాలా ఉత్సాహంగా కాలేజీల్లో చేరతారు. ఆ తరువాత క్లాసులకు ఉత్సాహంగా పోక కాలం వృధా చేస్తూంటారు.

★ క్లాసుల్లో పాఠాలు అంత ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయన్న మాట! మన విద్యావిధానమే అంత — తాము చదువుకున్ననాటి నోట్సులు తుచా తప్పకుండా తిరిగి డిక్టేట్ చేసే లెక్చరర్స్, విద్యార్థులు ఏమాత్రం తెలివితేటలు ప్రదర్శించినా ఉడుక్కొని 'స్నబ్' చేసే ప్రొఫెసర్స్, వ్యక్తిగతంగా ఆలోచించే కుర్రకారుని తొక్కిపెట్టి చదువంటే అసహ్యం పుట్టించేస్తున్నారు — చాలాచోట్ల. అలాంటప్పుడు డిగ్రీ కోసం చదవక తప్పనివాళ్ళు కాలేజీల్లో చేరకా తప్పదు. బోర్ క్లాసులు కట్‌చేసి హాయిగా తిరక్కా తప్పదు.

ఎన్. ఎస్. ఆర్. — నెల్లూరు

మా నలభీమపాక శాస్త్రాల తర్వాతనే మీ ఆడవాళ్ళు చేసే వంటలు... ఏమంటారు ?

★ ఏమంటాను ? అనవసరంగా ఆడవారికి వంట అంటకట్టి మీ ప్రతిభకు భంగం తెచ్చుకున్నారనాలంతే !

జి. డి పి. ఆర్. — గుంటూరు

అనాదిగా ఆడదానికి జరిగే అన్యాయాల మధ్య మారుతున్న నేటి సమాజంలో స్త్రీ జీవితానికి పరిష్కారం ఏమిటి ?

★ పరిష్కారం లభిస్తుంది — చుట్టూ పరిస్థితులు, సాటి మనుషులైన మగవారు చేయూత నిస్తే. కాని, ఈనాడు స్త్రీలు ఆలోచించినంత విశాల హృదయంతో పురుషులు ఆలోచించడంలేదు. అభ్యుదయ మార్గాన పయనించాలన్న ఆత్రుత స్త్రీకి వున్నంతగా పురుషుల కుండడంలేదు. నా చిన్నప్పుడు 'ఆడదానికి చదువెందుకు ఉద్యోగం చెయ్యాలా వూళ్లేలాలా ?' అనే మాట విన్నాను. బహుశా మీ అమ్మ ఆ మాట వినేవుంటుంది. గమ్మత్తేమిటంటే—యిప్పుడూ అదే మాట యింకా వినబడ్డం! దీన్నిబట్టి చూస్తే — స్త్రీ పురోగమించినంత వేగంగా పురుషులు పురోగమనాన్ని కోరడం లేదనేగా.

పి. వి. ఆర్. — కడప

ప్రళయ కాలములో వీచెడి గాలివంటి మగవారి ప్రశ్నలకు పండుటాకువంటి మీరు జవాబులతో ఎదుర్కొని నిలబడగలరా ? నాకు నమ్మకంలేదు.

★ ప్రళయకాలపు గాలి స్పీడు ఎన్నాళ్ళు? ! అంచేత మరేం భయంలేదు... గట్టిగా అరిస్తే త్వరగా అలసిపోతారని తెలుసు నాకు !

పి. పి. — హైదరాబాదు

ఆడదంటే మీ కెందుకంత దురభిమానం ?

★ ప్రతి ఆడదాని గుండెల్లో సన్నని అగ్నిహోత్రం వుంటుంది. అదే, కష్టాల చీకటులు ముసిరినప్పుడు వెల్గునిస్తుందని నా నమ్మకం. అందుకే అభిమానించమంటాను.

జి. వి. ఆర్. — విశాఖపట్నం

ఏంచేసినా ఎక్కడికేనా వెళ్లివచ్చినా కూడా సంతోషంగా వుండడంలేదు కారణం వూహించ కలరా ?

ఏముందీ మీ ఆనందం — మీ పెరటి మొక్క. పక్కింటి తోటలోంచి కొనుక్కోవాలనుకోవడం అపోహ మాత్రమే... నని గ్రహించలేకుండా వున్నారని అర్థం.

ఆడవాళ్లెందుకండీ ప్రతి చిన్నదానికీ నోరు పెట్టుకు పడిపోతారు ?

★ వారి అసహాయ పరిస్థితి వారిచేత అలా చేయిస్తుంది. అష్టదిగ్బంధనం చేసి ఇష్టమొచ్చినట్టు — చెలగాటం ఆడితే — ప్రాణ సంకటంలోపడ్డ ఎలక కూడా తిరగబడి కరవాలని చూస్తుందే — అలాగే — అనుకోండి — ఆడదాని నోరు పారేసుకునే మనస్తత్వం ! చాలా తక్కువమందికే ఎప్పుడు మౌనం వహించాలో తెలిసే నేర్పు వుంటుంది.

సిహెచ్. ఎస్. ఆర్. — లక్ష్మీపాలెం

మీ 'మూడో మనిషి' చదివాను. స్వర్ణముఖి ముందు ప్రవర్తన దృష్ట్యా ఆలోచిస్తే కొడుకు బాధ్యత వసంతే తీసుకుంటే బాగుండునేమో ?

★ ఎలా? లోకంలో పెంచకల్గినవాళ్లే పిల్లలని కంటే — ఇంతమంది అనాథలు, దిక్కులేనివాళ్ళు ఎందుకుంటారు ? తల్లి అన్నాక కుతూహలం తలెత్తకుండానే వుండాలిగాని తనది అయిన బిడ్డని చూసుకోవాలని అనిపించకుండా వుండదు... అదే జరిగింది స్వర్ణముఖి విషయంలోనని నా వూహ.

ఎస్. ఆర్. కె. — రాజపాలెం

మనసిచ్చిన మగువ తన బాధలు మనస్సులోనే— దాచుకుని పనులు చేసుకుంటుంది. అదే మగవాడు ఎన్ని అడ్డంకులు వచ్చినా మరవలేక సతమతమవుతాడు కారణం ?

★ మగవాడికీ ఆడదానికీ అదే తేడా ఆడది వ్యక్తిగతమైన బాధ దిగమింగుకుని బాధ్యతలు నిర్వహించాలని తాపత్రయ పడుతుంది.

ఎమ్. కె. వి. — హైదరాబాదు

మీ రచయిత్రులు ముగింపెందుకు అంత లాగిస్తారు ?

★ ముగింపు ముక్తసరిగా వుండాలని తెలియక? ముగింపు ముక్తసరిగా వుండాలి. ఎందుకో తెలుసా?.. కలిసివుంటే ఆనందంకంటే అది 'విడివడిపోతున్నాం' అనే బాధనే పెంచుతుంది.

ఇంటివద్ద అప్పుడప్పుడు కల్లు తాగడం తెలుసు. కాని యిలాంటిది తాగుతాడని తెలియదు.

"నీకు తెలియదా నాన్నా ! ఇక్కడ మద్యపానాన్ని నిషేధించారు. అమ్మినా, తాగినా నేరం !"

రమణయ్యకు కొడుకు జోక్ వేస్తున్నట్లు అనిపించింది. కాని చంద్రం ముఖంలోకి చూసి మళ్లీ ఏమీ అనలేకపోయాడు.

"మరి నూరి దగ్గర..." నసిగాడు రమణయ్య.

"ఇంకా అక్కడ నిషేధించలేదు. త్వరలో నిషేధిస్తారు."

తండ్రి ఆసక్తి చూసి చంద్రానికి భయం వేసింది. తాగడంవలన కలిగే కష్టనష్టాల్ని వివరించి చెప్పి, తండ్రితో తాగనని మాట తీసుకోడానికి ప్రయత్నించాడు.

తండ్రి ప్రేమ

అలవాటు పడ్డ ప్రాణం — ససేమిరా ఒప్పుకోలేదు.

భోజనాలప్పుడు, "ఇక్కడ వ్యాపారం బాగా నడుస్తుందో లేదో కొత్త వూరూ, భాషా... మన వూరికే వెళ్లి వ్యవసాయమే చూసుకుంటూ కాలం గడుపుతారా" అన్నాడు.

చంద్రం చాల బాధ పడ్డాడు. ఏమీ మాట్లాడలేకపోయాడు.

రమణయ్య మనసులో మాత్రం సూర్యం చేసిన ఆతిథ్యమే గొప్పగా అనిపించింది. కాని వెంటనే సూర్యం మిత్రులు వచ్చినప్పుడు తాను తాగి ఏదో మాట్లాడినప్పుడు వాళ్ళు పడిన బాధ రమణయ్యకు గుర్తు వచ్చింది.

'తన సంతోషం కోసం ఒక రోజు తాగడానికి తెప్పిస్తే ప్రతీరోజు తానే తెమ్మన్నాడు. ప్రతిరోజు తాగే అలవాటు లేదు. అట్లాంటిది యిప్పుడు... సూర్యమే రోజూ తాగితే తాను భరించగలడా ? తనవాళ్ళెవరైనా తాగుబోతు ఐతే భరించగలడా ? ఆ అలవాటును మాన్పడానికి ప్రయత్నించనా ? డబ్బు, పరువు నాశనం ! బుద్ధి చెప్పే పెద్దలే తప్పు చేస్తే, తప్పు చేసే కొడుకులకేం చెప్పగలను ? తప్పులు చేయని తనయుల ముందు తలెట్లా ఎత్తగలను ?

తెల్లవారింది.

చంద్రం ఆఫీసుకు పోతున్నప్పుడు రమణయ్య సోఫాలో ఆ మూల కూర్చుని "నేను ఊరికి పోవడం లేదురా, ఇక్కడే ఉండిపోతాను." అన్నాడు.

చంద్రం గర్వంగా నవ్వుకుని తండ్రివైపు చూసాడు. కాని రమణయ్య అది గమనించి చిరుకోపంగా ముఖం ఆ వైపుకు త్రిప్పుకున్నాడు.